సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 15 అక్టోబర్ 2025

పేజీలు 8




ప్రాచీన భారతదేశ చరిత్ర



# నోబెల్ బహుమతులు-2025


## తెలంగాణా జాగ్రఫీ ★ Reasoning ★ కరెంట్ అఫైర్స్




పాలిటీ

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి




జీవశాస్త్రం



స్థానిక ప్రభుత్వాలు

APPSC,TGPSC JL/DL/Group 2 Exams Special

# ప్రాచీన భారతదేశ చరిత్ర

## సింధూ నాగరికతకు చెందిన నృత్య బాలిక విషయంలో నిజం కానిది?

**1. నిగ్రిటోలకు సమీప సామ్యం కలిగినవారు ఎవరు?**
1. బిండిబోలు 2. నాగాలు
3. అండమానీలు 4. లంబాడీలు

**2. క్రింది వానిలో శిల్ప సాంకేతిక, పరిజ్ఞానాభివృద్ధి అనే 3 దశలకు ప్రసిద్ధి ఉదాహరణ ?**
1. తొలుత ఆహారాన్వేషణ, ఆ మధ్యలో సంచార జీవనం, చివరకు స్థిర జీవనం.
2. తొలుత గొడ్డలి, మధ్యలో గోకుడురాయి, చివరిలో గులకరాయి
3. మొదట్లో మొరటుగా, మధ్యలో సూక్ష్మంగా చివరకు నునుపుగా, పదునుగా
4. మొదట్లో పెద్ద పెద్ద రాళ్ళు, మధ్యలో మరికొంచెం పెద్దరాళ్ళు, చివర్లో చిన్నరాళ్ళు

**3. ఈ క్రింది వానిలో సింధూ త్రవ్వకాలతో సంబంధం లేని పేరేది?**
1. మార్టీమన్ వీలర్ 2. వీలర్ చైల్డ్
3. గార్డెన్ చైల్డ్ 4. దీక్షిత్

**4. ఈ క్రింది వానిలో సింధూ త్రవ్వకాలతో సంబంధం లేని పేరేది?**
1. రాణగుండాయి 2. ఝూకర్
3. అమ్రి 4. లోథాల్

**5. ప్రాచీన శిలాయుగపు పరిశ్రమలో భాగంగా అత్యధిక రాతి పెచ్చులు పరిశ్రమ బయల్పడిన ప్రాంతం ఏది?**
1. భిల్లసుర్గం 2. అత్తిరామపక్కం
3. కర్నూల్‌లయర్‌లోయ 4. మరాటాలోని నెవసా

**6. 2,400 సంవత్సరం కాలం నాటిదీను, ఎర్రమట్టి కుండలు వచ్చి ఇటుకలను వాడిన ప్రాంతం ఏది?**
1. బూర్జహం 2. భిల్లసుర్గం
3. సోన్ 4. సింధు

**7. ఈ క్రింది వానిలో భిన్నమయిన దానిని గుర్తించండి?**
1. పయ్యంపల్లి 2. లేఖానియా
3. భీర్‌భనపూర్ 4. పంచమర్హి

**8. ఈ క్రింది ప్రదేశాలలో ఎక్కడ కంచు ఖడ్గం లభించినది?**
1. కల్లూర్ 2. హల్లూరు
3. సంగనకల్లు 4. కళ్ళికట

**9. ఈ క్రింది ప్రదేశాలలో భిన్నమయిన దానిని గుర్తించండి?**
1. హరప్పా 2. మొహంజదారో
3. చన్హుదారో 4. కాళీబంగన్

**10. సింధూ నాగరికతలో ఎక్కడ కంచు ఖడ్గం లభించినది?**
1. హరప్పా 2. మొహంజదారో
3. లోథాల్ 4. రూపార్

**11. రాగి ముద్దలు లభించిన సింధూ ప్రాంతం ఏది?**
1. లోథాల్ 2. అలంఘీర్‌పూర్
3. రంగపూర్ 4. అమ్రి

**12. కంచు ఏ రెండు లోహాల మిశ్రమం?**
1. రాగి, సీసం 2. రాగి, తగరం
3. తగరం, గంధకం 4. రాగి, అభ్రకం

**13. పూసల తయారీ పరిశ్రమ అత్యధికంవ బయల్పడిన ప్రాంతాలు ఏవి?**
1. చన్హుదారో–రూపార్ 2. లోథాల్–కాళీబంగన్
3. చన్హుదారో–లోథాల్ 4. అమ్రి–కాళీబంగన్

**14. సింధూ నాగరికత, వాసులకు పశ్చిమభారత్ గుజరాత్, మహారాష్ట్ర నుండి లభించిన రాయి ఏది?**
1. టర్క్వాయిన్ 2. అమెథిస్ట్
3. కార్విలియన్ 4. అగెట్
5. పైవన్నీ

**15. ఈ క్రింది వానిలో నిప్పు పుట్టడానికి కారణమయిన రాయిగా చెప్పబడుతున్నది?**
1. నూరుడురాయి 2. క్వార్టరైజ్
3. చెకుముకి 4. అమెథిస్ట్

**16. మానవుడు జంతువులను తొలిగా మచ్చిక చేసాడు. కాగా ఆ మచ్చిక తొలిగా దేనికి చేసాడు?**
1. వ్యవసాయానికి 2. వేటకోసం
3. రవాణా కోసం 4. పాలకోసం

**17. సింధూ నాగరికత నిర్మాణానికి సంబంధించిన అంశంలో ఇది నిజం కాదు?**
1. ప్రతి ఇంటికి విశాల పెరడు ఉంది.
2. గోడలు చాలా మందంగా ఉన్నాయి
3. కిటికీలు తక్కువ
4. మురుగునీరు పోవడానికి మట్టిగొట్టాలను మాత్రమే వాడారు.

**18. సింధూ నాగరికతను చెందిన నృత్య బాలిక విషయంలో నిజం కానిది?**
1. ఈమె హస్తంలు దీర్ఘములు
2. ఒక హస్తం దీర్ఘంగాను, మరోహస్తం పొట్టిగా ఉంది.
3. ఈమె యువతి
4. ఈమె రాగి, తగరంతో చేయబడింది.

**19. సింధూ నిర్మాణాలన్నింటిలోకెల్లా గీటురాయిగా నిలిచినది ఏది?**
1. ధాన్యాగారం 2. స్నానవాటిక
3. పట్టణ నిర్మాణం 4. ఓడరేవు నిర్మాణం


**20. ఈ క్రింది వానిలో సింధూ వాసులు పండించిన ఖరీఫ్ పంట ఏది?**
1. బార్లీ 2. గోధుమ
3. పత్తి 4. వరి

**21. కాల్చిన కుండల పరిశ్రమ సింధూ తవ్వకాలలో బయల్పడిన ప్రదేశం ఏది?**
1. మొహంజదారో 2. హరప్పా
3. లోథాల్ 4. కాళిబంగన్

**22. సింధూ నాగరికతా ప్రదేశాలన్నింటిలోకెల్లా క్రమేపీ క్రమక్షయం పొందిన ప్రాంతం ఏది?**
1. బన్వాలి 2. హరప్పా
3. సుక్తాంజెర్ 4. మొహంజదారో

**23. సింధూ నాగరికత నిర్మాతలు ద్రవిడులే అని ధృవీకరించిన వారు?**
1. వీలర్ 2. చైల్డ్
3. ముజుందార్ 4. అయ్యప్పన్

**24. మేకను బలి ఇస్తోన్న అమ్మ తల్లి ముద్రిక బయల్పడిన సింధూ ప్రదేశం ఏది?**
1. మొహంజదారో 2. చన్హుదారో
3. హరప్పా 4. లోథాల్




**25. ముద్రికల తయారీలో కల అతిపెద్ద పరిశ్రమ బయల్పడిన సింధూ ప్రాంతం ఏది?**
1. లోథాల్ 2. రూపాల్
3. చున్హుదారో 4. రంగపూర్

**26. సింధూ సంస్కృతికి చెంది, ఈ క్రింది రేవు పట్టణం కానిది?**
1. సర్కటోడా 2. సుక్తాంజెర్
3. మక్రాన్ 4. సోత్కాఖో

**27. పత్తిని విరివిగా పండించింది సింధూ వాసులు కాగా సింతన్ అని పిలిచినది ఎవరు?**
1. రోమన్‌లు 2. గ్రీకులు
3. మెసపటోమియన్లు 4. ఈజిప్షియన్‌లు

**28. సింధూ లిపి ఎక్కువగా రాయబడినదిగా చెపుతున్న రాయి రంగు ఏది?**
1. పింక్ 2. ఎల్లో
3. రెడ్ 4. బ్లూ

**29. సింధూ లిపి రాయబడినదిగా చెపుతున్న రాయి రంగు ఏది?**
1. ఎరుపు మాత్రమే
2. కొన్ని ఎరుపు మరికొన్ని నలుపు
3. అన్ని నలుపు
4. కొన్ని నలుపు

**30. ఛాల్కోలితిక్ కల్చర్ అనగా ఏది?**
1. రాగి, రాతిని వాడే కాలం
2. రాగి, రాతి, కంచు వాడిన కాలం
3. రాగిని మాత్రమే వాడిన కాలం
4. రాగి, రాతిని కాక ఇనుము వాడిన కాలం

**31. సింధూ సంస్కృతిలో నివసించిన జనాలలో వీరు లేరు?**
1. మెడిటేరియన్లు 2. ఆస్ట్రలాయిడ్‌లు
3. అల్పైన్‌లు 4. కాకసాయిడ్‌లు

**32. సింధూ సంస్కృతికి సంబంధించిన ఆయుధం ఇది కాదు?**
1. చిరుకత్తి 2. బాణం
3. గడ 4. రంపం

**33. నిప్పును కనుగొనడం వల్ల మానవుడికి లభించిన లాభం ఏది?**
1. అతని జీవితంలో వెలుగు
2. వాతావరణం నుండి రక్షణ
3. జంతువుల నుండి అధిగమనం
4. ఈ మార్పులన్నీ

**34. భారతదేశపు ఎల్లలు చెపుతూ, భరతవర్షమని తొలుత సంభోదించినది?**
1. వాయుపురాణం 2. విష్ణు పురాణం
3. స్కంధ పురాణం 4. మత్స్యపురాణం

**35. సింధూ వాసులు వ్యవసాయం కోసం ఎక్కువగా ఆధారపడిన వనరు ఏది?**
1. కాలువ 2. వరద
3. రిజర్వాయర్ 4. చెరువులు

**36. భోగజ్‌కోయి శాసనంలో పేర్కొనబడిన దేవుడు ఎవరు?**
1. మిత్ర 2. కృష్ణ
3. బ్రహ్మ 4. అగ్ని


**37. గ్రీకు, లాటిన్, సంస్కృత, పారశీక, జర్మన్, ఇంగ్లీష్ లిథు వేనియన్ భాషలన్నీ ఒక్కటే అని చెప్పినది?**
1. జేమ్స్ ప్రిన్సెప్ 2. విలియం జోన్స్
3. మార్షల్ 4. కన్నింగ్‌హోమ్

**38. ఈ క్రింది వానిలో భిన్నమయినది?**
1. రాబర్ట్ బ్రూస్‌ఫూట్ 2. థాంప్సన్
3. గగోయత్ 4. అయ్యప్పన్

**39. నియండర్తల్ మానవుడికన్నా తెలివైన క్రోమాగ్నస్ మనిషి పుట్టిల్లేది?**
1. జర్మనీ 2. బ్రిటన్
3. దక్షిణాఫ్రికా 4. ఫ్రాన్స్

**40. ఆఫ్రికా ఖండంలో పుట్టిన మానవుడు వరుసగా ఏఏ ఖండాలను చేరుకున్నాడు?**
1. అమెరికా, యూరప్, ఆసియా
2. ఆసియా, అమెరికా, యూరప్
3. ఆసియా, యూరప్, అమెరికా
4. యూరప్, అమెరికా, ఆసియా

**జవాబులు :**
1)3, 2)3, 3)2, 4)1, 5)4, 6)1, 7)1, 8)1, 9)4, 10)1, 11)1, 12)2, 13)3, 14)5, 15)3, 16)2, 17)4, 18)2, 19)2, 20)3, 21)2, 22)1, 23)3, 24)3, 25)3, 26)4, 27)2, 28)1, 29)2, 30)1, 31)4, 32)4, 33)4, 34)2, 35)2, 36)2, 37)2, 38)4, 39)2, 40)3



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# INDIAN POLITY Fundamental Rights

**Fundamental Rights**

- Part III (Articles 12 to 35) of the Indian Constitution

**Fundamental Rights are...**

- Guaranteed by the Constitution
- Enforceable by courts (justiciable)
- Protect individual liberty and promote the idea of political democracy

**Types of Fundamental Rights:**

- Right to Equality (14-18)
  Equality before law, no discrimination, equality of opportunity
- Right to Freedom (19-22)
  Freedom of speech,movement, life, personalliberty, protection in arrest
- Right Against Exploitation (23-24)
  Prohibits human trafficking, forced labor, child labor
- Right to Freedom of Religion (25-28)
  Freedom of religion, conscience, and managing religious affairs
- Cultural & Educational Rights (29-30)
  Rights of minorities to conserve culture And run educational institutions
- Right to Constitutional Remedies (32)
  Right to move Supreme Court for enforcement of rights (heart & soul of the Constitution - Dr.Ambedkar)

**Articles (12-35)**

**Article 12:**

- Definition of the State Defines "State" for Fundamental Rights:
  Includes: Government, Parliament of India, State legislatures, local authorities, and other authorities under control of Govt.

**Article 13:**

- Laws inconsistent with Fundamental Rights Declares that any law inconsistent with Fundamental Rights is void. Introduces Judicial Review. Includes pre-Constitution and post-Constitution laws.

**Right to Equality (Articles 14-18)**

**Article 14**

- Equality before law and equal protection of the laws Negative concept (equality before law): No special privileges.
- Positive concept (equal protection): Equal treatment under similar circumstances. Applicable to all persons.


**Article 15**

- Prohibition of discrimination No discrimination on grounds of religion, race, caste, sex, place of birth.
- State can make special provisions for: Women and children SCs, STs, and socially/economically backward classes (SEBCs) Educational institutions (Article 15(4) & 15(5)).

**Article 16**

- Equality of opportunity in public employment Equal opportunity for all citizens. Allows reservation for backward classes, SC/ST.
- **103rd Constitutional Amendment**: EWS quota (up to 10%).

**Article 17**




- Abolition of Untouchability.
  Untouchability is abolished and punishable by law. Enforced through the Protection of Civil Rights Act, 1955.

**Article 18**

- Abolition of titles.- No titles except academic and military.
- Foreign titles cannot be accepted without President's consent. Prevents creation of aristocracy.

**Right to Freedom (Articles 19-22)**

**Article 19**

- 6 Freedoms (for citizens only)
  1. Freedom of speech and expression
  2. Assembly
  3. Association or union
  4. Movement
  5. Residence
  6. Profession, occupation or business.
- Subject to reasonable restrictions in the interests of: Sovereignty, public order, morality, defamation, etc.

**Article 20 -**

- Protection in respect of conviction
- Ex-post facto law: Cannot be punished for a law that was not in force.
- Double jeopardy: No person can be punished twice for the same offence.
- Self incrimination: Cannot be forced to testify against oneself.

**Article 21**

- Right to life and personal liberty most interpreted article by Supre Court.
- Includes: dignity, livelihood, privacy (Puttaswamy case), clean environment, legal aid, speedy trial.

**Article 21A -**

- Right to Education Added by 86th Amendment (2002).
- Free and compulsory education to children aged 6-14.

**Article 22**

- Protection in case of arrest and detention Rights of arrested persons: Informed of grounds Right to consult lawyer Produced before magistrate within 24 hours Preventive Detention: Up to 3 months without trial (Advisory Board needed beyond that).

**Right against Exploitation (Articles 23-24)**

**Article 23**

- Prohibition of human trafficking and forced labour Includes beggar, bonded labour. Punishable by law.

**Article 24**

- Prohibition of child labour No child below 14 years to be employed in factories or mines or hazardous work.

**Right to Freedom of Religion (Articles 25-28)**

**Article 25 -**

- Freedom of conscience and religion Practice, propagate, and profess religion. Reasonable restrictions: public order, morality, health.

**Article 26 -**

- Freedom to manage religious affairs
  Right of religious groups to establish institutions,own property, manage affairs.

**Article 27**

- No taxation for promotion of religion No person shall be compelled to pay tax for religious promotion.

**Article 28**

- Freedom from attending religious instruction No religious instruction in government-funded educational institutions.

**Cultural and Educational Rights (Articles 29-30)**

**Article 29**

- Protection of interests of minorities Right to conserve language, script, and culture.
- No denial of admission based on religion, race, etc.

**Article 30 - Right of minorities**

- to establish institutions. Religious and linguistic minorities can establish and administer educational institutions.

**Right to Constitutional Remedies**

**Article 32**

- Right to approach Supreme Court for enforcement of writs.
  Writs: Habeas Corpus, Mandamus, Certiorari, Prohibition, Quo-Warranto.
- Called "heart and soul" by Dr. Ambedkar.
- Articles 33-35: Modifications, Parliament's powers
- Article 33 - Power to modify FRs for armed forces Parliament can restrict rights for military, police, intelligence personnel.
- Article 34 - Martial law provision FRs may be suspended in areas under martial law.
- Article 35 - Parliament's exclusive power to make laws: For implementing Articles 16(3), 33, 34, and 23.

**Special Features of Fundamental Rights:**

- Not absolute
- Subject to reasonable restrictions
- Justiciable Can be enforced by courts
- Can be suspended During Emergency (except Articles 20 & 21)
- Available to Some rights to all persons, others only to citizens
- Parliament can amend FRs but not infringe their "basic structure"
- Fundamental Rights Available Only to Citizens of India.
  Article 15,16,19,29,30.
- Fundamental rights available to both citizens and foreigners except enemy aliens.
  Articles 20, 21, 21A, 22, 23, 24, 25, 26, 27, 28.

P. Prasant
Subject Expert
Hyderabad



**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

టెట్, డిఎస్సీ, గ్రూప్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, పోలీస్ జాబ్స్ మొదలగు కాంపిటీటివ్ పోటీ పరీక్షలకు ఉపయోగం

# జనరల్ సైన్స్- జీవశాస్త్రం

## సాధన ప్రశ్నలు

**1.విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక,క్రియాత్మక ప్రమాణాలు**
1.మూత్రనాళాలు 2. మూత్రపిండం
3. నెఫ్రాన్స్ 4. న్యూరాన్స్

**2.జీర్ణ వ్యవస్థ లో వుండే ప్రధాన అవయవం**
1. ఆహార వాహిక 2. జీర్ణాశయం
3. చిన్నప్రేగు 4. ఆహరనాళం

**3.మానవ శరీరంలో మిశ్రమ గ్రంధి అనునది ఏది**
1. క్లోమము 2. కాలేయం
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**4.రక్తములోని హిమోగ్లోబిన్ తయారీకి క్రింది ఎలిమెంట్ అవసరం**
1. ఐయోడిన్ 2. మేగ్నెసియం
3. కాల్షియమ్ 4. ఐరన్

**5.ఎనర్జీ కరెన్సీ అని దేనిని పిలుస్తారు**
1.ఎటిఎం 2. పిటిఎం
3. ఏటీపీ 4. పిటిపి

**6.మానవునిలో వుండే నిరూపయోగ అవయవాల సంఖ్యా దాదాపుగా**
1.180 2. 160
3. 120 4. 60

**7.క్రింది వాటిలోసరైన మానవ పరిణామ క్రమాన్ని గుర్తించండి**
1.అస్ట్రాలోపీతికస్–హూమోహుబిలుస్–హెమొ ఎరెక్ట్స్–హూమోనియండిరెంన్సిస్– క్రోమోగ్నాన్–హూమో సేపియెన్స్– దయాపీతికస్– రామపీతికస్
2.దయాపీతికస్– రామపీతికస్ – అస్ట్రాలోపీతికస్ – హూమోహుబిలుస్ –హెమొఎరెక్ట్స్– హూమోనియండిరెంన్సిస్– క్రోమోగ్నాన్– హూమో సేపియెన్స్
3.హూమోహుబిలుస్ –హెమొఎరెక్ట్స్– హూమోనియండిరెంన్సిస్– క్రోమోగ్నాన్– హూమో సేపియెన్స్ – దయా పీతికస్– రామపీతికస్– అస్ట్రాలోపీతికస్– హూమోహుబిలుస్ –హెమొఎరెక్ట్స్
4. హూమో సేపియెన్స్ – క్రోమోగ్నాన్ – హూమోని యండిరెంన్సిస్– హెమొఎరెక్ట్స్– హూమోహుబిలుస్ –అస్ట్రాలోపీతికస్ – రామ పీతికస్– దయాపీతికస్

**8.మానవుని దంత ఫార్ములా**
1. 2/2 , 1/1, 2/2 ,3/3
2. 2/2 , 1/2, 2/2, 3/3
3. 2/2 , 1/3, 2/2 , 3/3
4. 2/2, 1/4, 2/2 , 3/3

**9.దండకాణాలు, శంఖుకణాలు వుండే జ్ఞానేంద్రియం**
1. చర్మము 2. ముక్కు
3. కన్ను 4. చెవు

**10.ఏ క్రింది వాటిలో సరికానిది ఏది**
1. న్యూరాన్స్ – 86 బిలియన్స్
2. నెఫ్రాన్స్– 2.4 మిలియన్స్
3. శంకుకణాలు మరియు దండకాణాలు – 6 మిలియన్స్ మరియు 120మిలియన్స్
4. రక్తకణాలు – 10 మిలియన్స్

**11.ఈ క్రింది వాటిలో మెదడు దశాబ్దము**
1. 2010–2020 2. 1990– 2000
3. 2020 –2030 4. 2000–2010

**12.మానవునిలో అతి చిన్న ఎముక**
1. మాలియాస్ 2. ఇంకస్
3. స్టెప్స్ 4. ఫిమెర్

**13.కామెర్ల వ్యాధిలో ఇన్ఫెక్షన్ అయే అవయువం**
1. గుండె 2. క్లోమము
3. ఊపిరితిత్తులు 4. కాలేయము


**14.ఈ క్రింది వాటిలో సరి కానిది ఏది**
1. మూత్రపిండాలు – మెంబ్రేన్
2. మెదడు – మెనింజెస్
3. ఉపిరిత్తితులు – ప్లురా
4. గుండె – పెరికార్డియం

**15.ఈ క్రింది వాటిలో సరికానిది ఏది**
1. విశ్వ రక్త దాతలు – 0 బ్లడ్ గ్రూప్
2. విశ్య రక్త గ్రహీతలు – AB బ్లడ్ గ్రూప్
3. ఎరిథ్రోబ్లాస్టఫీటలైసిస్ – Rh– బ్లడ్ గ్రూప్
4. హేమోఫిలియా – బ్లడ్ క్లాటింగ్

**16.ఈ క్రింది వానిలో సరికానిది ఏది**
1. స్థూలకాయం – తక్కువ కొవ్వులు
2. క్యాసియార్కర్ –పిండిపదార్థాలు
3. మారాస్మస్ – పిండిపదార్థాలు మరియు ప్రోటీన్స్
4. అలసట – విటమిన్లు

**17.మానవునిలో అతి పెద్ద రక్త నాళం**
1. కరోనరీ రక్త నాళం 2. పుపుస సిరలు
3. పుపుస దమని 4. సిస్టమిక్ దమని

**18.ఏ క్రింది వానిలో సరైన జతని గుర్తించండి**
1. రొండు గదుల గుండె – చేపలు
2. మూడు గదుల గుండె– కప్పలు
3. నాలుగు గదుల గుండె – మానవుడు
4. పై అన్నియు




**19. జ్ఞానం ,ప్రజ్ఞ ,ఆలోచన మరియు పరిశీలన కు సంబంధించిన మెదడు లోని భాగం**
1. నాడిదండం 2. సెరిబ్రమ్
3. సిరిబెల్లుమ్ 4. పై అన్నియూ

**20.మానవునిలో ని రక్త నాళ్ళలో రక్తం గడ్డ కట్టకుండా ఉపయోగ పడే రసాయనం**
1. హెమోగ్లోబిన్ 2. ఫైబ్రిన్
3. త్రొబిన్ 4. హెపారిన్

**21.ప్రపంచ హృదయ (WORLD HEART DAY ) దినోత్సవం ఎప్పుడూ జరుపుకుంటారు**
1. జూన్ 19. 2. జూలై 9
3. సెప్టెంబర్ 29 4. అక్టోబర్ 29

**22. హైడ్రోపానిక్స్ ..అనగా**
1. నేలల్లో మొక్కలు పెంచడం
2. కాంతి సమక్షంలో మొక్కలు పెంచడం
3. నీళ్ళలో మొక్కలు పెంచడం
4. నీళ్ళు, కాంతి మరియు ఖనిజాల సమక్షంలో మొక్కలను పెంచడం

**23.అతి పెద్ద సజీవ వృక్షం ఏది.**
1. యూకలిప్టస్ 2. సిక్వియో
3. సెదార్ 4. అశోక

**24.మలేరియా అనే వ్యాధి ఈ క్రింది జీవి వల్ల కల్గును**
1. దోమ 2. ప్లాస్మోడియం
3. పారామీసియం 4. పెరిప్లనాట

**25. కొవ్వును నిలువ చేసే కణజాలం**
1. లిగమెంట్ 2. టెండాన్
3. ఏరియోలార్ 4. అడిపోస్

**26.ప్రోటీన్స్ నీ తయారు చేసే మూలకాలు**
1. నూనెలు 2. అమినో ఆమ్లాలు
3. న్యూక్లీక్ ఆమ్లాలు 4. పిండి పదార్థాలు

**27. కండరాల్లో ఉండే ప్రోటీన్**
1. ముటాంట్ 2. మైయోసిన్
3. కేసిన్ 4. పెప్టిన్

**28. జీవ ఇంధనం ఈ క్రింది మొక్కల నుండి విరివిగా లభించును**
1. రాప్ సీడ్ 2. పొంగమియా
3. సోయా మరియు జట్రోప 4. అన్నియు

**29.విభజన చెందని కణాలు**
1. నాడి కణాలు 2. కండర కణాలు
3. ఎముక కణాలు 4. గ్రంధి కణాలు

**30. విటమిన్లు ను మొదట కనుగొన్నది**
1. కాసిమీర్ ఫంక్
2. ఎచ్ . జే. హాప్ కీన్స్
3. కెల్విన్ 4. రూథర్ఫోర్డ్

**31.ప్రస్తుతం ఆసుపత్రులలో ఏ టీకా కార్యక్రమము అమలవుతుంది**
1. ఇంద్రధనసు 2. ట్రిపుల్ యాంటిజెన్
3. పెంట వాక్సిన్ 4. సింగల్ వాక్సిన్

**32.మానవునిలో ఆకలి అవుతూంది అని ఆలోచనను రేకేతించే హార్మోన్**
1. పెప్సిన్ 2. ట్రీప్సిన్
3. లెప్టిన్ 4. గ్రెలిన్

**33.శిలాజ వృక్షాలను గూర్చి చదివే శాస్త్రం**
1. పెలియోంటలజీ 2. పేలియో జూలోజి
3. పేలియో బోటనీ 4. పేలినోలోజి

**34.కుష్టు వ్యాధి ని కల్గించునది**
1. బాక్టీరియా 2. వైరస్
3. ఫంగి 4. మైకోప్లాస్మా

**35.మొక్కలతో సహజీవనం చేసే జీవి**
1. రైజోపస్ 2. రైజోపొర
3. రైజక్టీనియా 4. రైజోబియం

**36.మొక్క కణాలకు వుండి, జంతు కణాలకు లేని లక్షణం**
1. పెరుగుదల 2. జీవక్రియ
3. ప్రత్యుత్పతీ 4. టోటి పొటెన్సీ

**37 .ఫ్లైట్, ఫైట్ మరియు ఫ్రీజ్ రెస్పాన్స్ హార్మోన్ ఏది**
1. అడ్రనిలిన్ 2. థైరాక్సిన్
3. ఇన్సులిన్ 4. పెన్సిలిన్

**38.అతి మూత్ర వ్యాధి క్రింది హార్మోన్ లోపం వల్ల సంభవిస్తుంది**
1. ఇన్సులిన్ 2. పెన్సిలిన్
3. వాసోలిన్ 4. వాసోప్రెషిన్

**39.మొట్టమొదటి కేంద్రక పూర్వ జీవులను కలిగి ఉండే రాజ్యం**
1. ప్రొటిస్టా 2. మొనీరా
3. శిలింద్రాలు 4. శైవలాలు

**40.స్కర్వీ అనే వ్యాధి ఏ విటమిన్ లోపం వలన సంభవిస్తుంది**
1. విటమిన్ A 2. విటమిన్ B
3. విటమిన్ C 4. విటమిన్ D

**41.జన్యు శాస్త్ర పితామహుడు**
1. మేండలిఫ్ 2. మెండల్
3. మోర్గాన్ 4. మెక్లింటన్

**42.జనాభా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు**
1. డార్విన్ 2. లామర్క్
3. మల్థూస్ 4. విస్మన్

**43.మొదటి జీవులు ఉద్భవించిన ప్రదేశం**
1. నింగి 2. నేల
3. నీరు 4. నిప్పు

**44.క్రింది వాటిలో సరికానిది గుర్తించండి**
1. తెల్ల విప్లవం – ప్రత్తి
2. ఆకుపచ్చ విప్లవం –గోధుమలు
3. నీలి విప్లవం – చేపలు
4. పసుపు విప్లవం – పప్పు దినుసులు

**45 ఆమ్ల వర్షాలకు కారణమయ్యే రసాయనాలు**
1. ఫెర్రస్ , ఫెర్రిక్
2. సల్ఫ్యూరిక్ ,సల్ఫ్యూరస్
3. మేగ్నెసియం , మాంగనీసు
4. కుప్రిక్ , క్యూపరస్

**46.క్రింది వాటిలో గ్రీన్ హౌస్ గ్యాసెస్ ను గుర్తించండి**
1. సి,ఎఫ్ ,క్లోరో ,$CO_2$ 2. సి,ఎఫ్ ,క్లోరో
3. సి,ఎఫ్ 4. క్లోరిన్

**47.మూత్రం పసుపు రంగులో ఉండటానికి కారణం**
1. యూరిక్ యాసిడ్ 2. యూరియా
3. యూరోక్రామ్ 4.నైట్రోజన్

**48.మైక్రోస్కోపిక్ పోలీస్ మెన్ ఆఫ్ ది బాడీ అని పిలువబడే కణాలు**
1. బెసోఫిల్స్ 2. అసిడోఫిల్స్
3. న్యూట్రోఫిల్స్ 4. త్రొబోసైట్స్

**49.ఈ క్రింది వాటిలో సరికాని జత ఏది**
1. ఎర్రరకర్త కణాలు – 120 రోజులు
2. తెల్లరక్త కణాలు – 12 రోజులు
3. రక్త పల్కికలు – 10 రోజులు
4. నాడీకణాలు – 1200 రోజులు

**50.తెలంగాణ రాష్ట్ర పుష్పం యొక్క శాస్త్రీయ నామం**
1. ప్రోసోపిస్ 2. కెసియా
3. అజాడిరక్ట 4. మంజిఫెరా

**జవాబులు**

1, C 2,A 3,A 4,D 5, C 6,A 7,B 8, A 9, C 10,D 11,D 12,C 13, D 14,A 15,D 16, A 17 , D 18, D 19, B 20, D 21, C 22,D 23,B 24,B 25,D 26, B 27, B 28, D 29, A 30, A 31, A 32, D 33,C 34, A 35,D 36, D 37,A 38,D 39,B 40,C 41,A 42,C 43,C 44, A 45,B 46,A 47,C 48, C 49, D 50.B

అనుకలి రాముడు
M.A, MSc, B.Ed.
సీనియర్ ఫ్యాకల్టీ
వనపర్తి.



# నోబెల్ బహుమతులు-2025



**ప్రపంచంలో అత్యున్నత పురస్కారాలుగా భావించే నోబెల్ బహుమతులను స్వీడిష్ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం 1901లో ప్రారంభించారు. నోబెల్ బహుమతి అనేది వివిధ రంగాలలో అత్యుత్తమ విజయాలు సాధించిన వారికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం అందించే ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం. ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామాతో 1895లో దీన్ని స్థాపించారు. తొలుత ఈ బహుమతి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్యం, సాహిత్యం, శాంతి రంగాలలో మానవాళికి గణనీయమైన కృషి చేసిన వారికి ఇచ్చేవారు. 1969 నుంచీ ఆర్థిక శాస్త్రంలో కూడా బహుకరిస్తున్నారు. ఈ బహుమతులను నోబెల్ జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి అయిన డిసెంబరు 10న ప్రదానం చేస్తారు. 2025 నోబెల్ బహుమతుల వివరాలు తెలుసుకుందాం...**

### నోబెల్ బహుమతులు - చరిత్ర

ప్రముఖ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరిట 1901 నుంచి ఈ పురస్కారాలను అందిస్తున్నారు. స్వీడన్‌కు చెందిన ఆల్ఫ్రెడ్ నోబెల్ శాస్త్రవేత్తగానే కాకుండా ఆయుధ వ్యాపారిగా, రచయితగానూ గుర్తింపు పొందారు. డైనమెట్‌ను కనిపెట్టిన ఆయన పేరిట 355 పేటెంట్లు ఉన్నాయి. ఆవిష్కరణలతో పాటు వ్యాపారం ద్వారా నోబెల్ పెద్ద మొత్తంలో సంపద కూడబెట్టారు. తన దగ్గరున్న 90 లక్షల డాలర్ల విలువైన ఆస్తులకు సంబంధించి 1895 నవంబర్ 27న పారిస్‌లో నోబెల్ చివరి వీలునామా రాశారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెడిసిన్, లిటరేచర్, శాంతి విభాగాల్లో విశేష కృషి చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని ఆయన తన వీలునామాలో పేర్కొన్నారు. 1901 నుంచి ఆయన పేరిట ఐదు విభాగాల్లో నోబెల్ పురస్కారాలను అందజేస్తున్నారు. 1969 నుంచి స్వీడన్ సెంట్రల్ బ్యాంక్ నోబెల్ ఫౌండేషన్‌కు అందించిన భారీ విరాళం ద్వారా ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతులను ఇస్తున్నారు. నోబెల్ శాంతి పురస్కారం మినహా మిగతా ఐదు విభాగాల్లో నోబెల్ పురస్కారాలను ఏటా ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి అయిన డిసెంబర్ 10న స్టాక్ హోంలో ప్రదానం చేస్తారు. నోబెల్ శాంతి పురస్కారాన్ని నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానం చేస్తారు.

### మెడిసిన్‌లో నోబెల్ బహుమతి విజేతలు

వైద్య రంగంలో అందించిన విశేష సేవలకుగానూ నోబెల్ బహుమతి 2025 ను మేరీ ఇ. బ్రుంకో , ఫ్రెడ్ రామ్స్‌డెల్ మరియు షిమోన్ సకాగుచిలు 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'("పరిధీయ రోగనిరోధక సహనానికి) సంబంధించిన వారి ఆవిష్కరణలకు" అందుకున్నారు.

మన శరీరంలోకి చొరబడే హానికారక సూక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించి, రక్షించాల్సిన రోగనిరోధక వ్యవస్థ.. మన అవయవాలపైనే దాడి చేయకుండా చేసే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'పై కీలక పరిశోధనలు చేసిన మేరీ ఈ బ్రన్‌కో (64), ఫ్రెడ్ రామ్స్‌డెల్ (64), సకగూచి(74)లను ఈ ఏటి వైద్య నోబెల్ వరించింది. వీరిలో బ్రన్‌కో, రామ్స్‌డెల్ అమెరికన్లు కాగా సకగూచి జపనీయుడు. బ్రన్‌కో సియాటెల్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ సిస్టమ్స్ బయాలజీ'లో సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రామ్స్‌డెల్.. శాన్‌ఫ్రాన్సిస్కోలోని 'సోనోమా బయో థెరప్యూటిక్స్'లో శాస్త్రీయ సలహాదారుగా పనిచేస్తున్నారు. సకగూచీ 'ఒసాకా యూనివర్సిటీ (జపాన్)'లోని ఇమ్యూనాలజీ ఫ్రాంటియర్ రిసెర్చ్ సెంటర్ గౌరవ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రైజ్‌మనీ కింద వీరికి 10.64 కోట్లు లభిస్తాయి.

### భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారం

భౌతికశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి జజాన్ క్లార్క్ , మిచెల్ హెచ్. డెవోరెట్ మరియు జాన్ ఎం. మార్టినిస్‌లను వరించింది. "ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు శక్తి పరిమాణీకరణ యొక్క ఆవిష్కరణకు" గానూ వీరిద్దరినీ నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్టు స్టాక్‌హోంలోని నోబెల్ కమిటీ వెల్లడించింది.

### రసాయన శాస్త్రంలో నోబెల్ ప్రైజ్

రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2025కు గాను నోబెల్ ప్రైజ్ లభించింది. మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీలకు నోబెల్ బహుమతిని అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. "లోహ-సేంద్రీయ చట్రాల అభివృద్ధి కోసం" మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ (ఎంవోఎఫ్‌ల) అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినందుకుగాను జపాన్‌కు చెందిన సుసుము కిటగావా (74), ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ రాబ్సన్ (88), జోర్డాన్‌లోని ఒక పేద కుటుంబం నుంచి అమెరికాకు వలసవచ్చి ఉన్నతచదువులు చదివిన ఒమర్ మువాన్నెస్ యాఘీలను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. 1989ల్లో జరిపిన విశేష పరిశోధనలతో వీరు ముగ్గురూ ఒక కొత్త తరహా మాలిక్యులార్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేశారు. మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ గురించి సులభంగా అర్థమయ్యేలా చెప్పాలంటే.. లోహ అయాన్లు (మెటల్), కర్బన సమ్మేళనాల(ఆర్గానిక్)తో వీరు ఒక జాలీ లాంటి నిర్మాణాన్ని అభివృద్ధి చేశారు. అత్యంత సూక్ష్మమైన రంధ్రాలు కలిగిన స్పాంజీ నీటిని పీల్చుకున్నట్టుగా.. వీరు తయారుచేసిన మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్ వాయువులను తన లోపలికి పీల్చేసుకుంటుంది. ఇంధన రూపంలో ఉదజని (హైడ్రోజన్) నిల్వకు.. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించడానికి, ఔషధాల రవాణా, తదితర రంగాల్లో ఈ మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఎడారి గాలుల నుంచి నీటిని సంగ్రహించడానికి, విషవాయువుల నిల్వకు, రసాయన ప్రతిస్పందనల ప్రేరేపణకు ఈ ఫ్రేమ్‌వర్క్స్‌ను ఉపయోగించవచ్చని నోబెల్ కమిటీ వివరించింది. ఈ ముగ్గురిలో సుసుము కిటగావా 1989లో ఎంవోఎఫ్‌ల అభివృద్ధికి కీలకమైన పోరస్ కో-ఆర్డినేషన్ పాలిమర్స్ అనే భావనను పరిచయం చేశారు. వాయువుల నిల్వకు, వాయువులను వేరుచేయడానికి వాటిని ఎలా వాడుకోవాలనేదానిపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆయన్ను మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ పితామహుడుగా పరిగణిస్తారు. రిచర్డ్ రాబ్సన్ 1990లో లోహ అయాన్లు, ఆర్గానిక్ లింకర్లను కలిపి 2డి, త్రీడీ జాలీలను నిర్మించవచ్చని నిరూపించారు. ఆయన్ను 'నెట్‌వర్క్ కెమిస్ట్రీ పయనీర్'గా అభివర్ణిస్తారు. వీరిద్దరి పరిశోధనల ఆధారంగా 1995లో మువాన్నెస్ యాఘీ ఎంవోఎఫ్‌లను సైద్ధాంతికంగా, నిర్మాణాత్మకంగా, మరింత అధునాతనంగా అభివృద్ధి చేశారు. అందుకే ఆయన్ను ఎంవో ఎఫ్‌ల వ్యవస్థాపకుడుగా పేర్కొంటారు. సుసుము కిటగావా ప్రస్తుతం క్యోటో యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రాబ్సన్ యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌లో, యాఘీ యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాలో సేవలందిస్తున్నారు.




### సాహిత్య నోబెల్

సాహిత్యంలో నోబెల్ బహుమతి 2025ను లాస్లో క్రాస్నాహొర్కై అందురుంటారు. "అపోకలిప్టిక్ భయానక పరిస్థితుల మధ్య, కళ యొక్క శక్తిని పునరుద్ఘాటించే అతని బలవంతపు మరియు దార్శనిక కృషికి" ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

### నోబెల్ శాంతి బహుమతి

ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతిని వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో దక్కించుకున్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆమె ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమని నోబెల్ కమిటీ ప్రశంసించింది. చీకటి అలుముకున్న దేశంలో ప్రజాస్వామ్య జ్వాలను రగిలించిన వ్యక్తి అని ఆమెను కీర్తించింది. నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న వ్యక్తికి 11 మిలియన్ స్వీడిష్ క్రోనర్ (భారత కరెన్సీలో రూ.8.5 కోట్లు) నగదు బహుమతిగా ఇస్తారు.

దేశంలోని అందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటేసేలా ఆమె కృషి చేశారు. దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం తన అలుపెరగని పోరాటంతో ఆమె ఈ ఏడాది ప్రపంచాన్ని అత్యంత ఎక్కువగా ప్రభావితం చేసిన తొలి 100 మంది వ్యక్తుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. మరోవైపు నోబెల్ శాంతి పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరాశకు లోనయ్యారు. బయటి ప్రచారం తమ కమిటీ నిర్ణయాన్ని ప్రభావితం చేయదని, సభ్యులు పూర్తి స్వతంత్రంగా వ్యవహరిస్తారని నోబెల్ కమిటీ ప్రకటించింది.

ట్రంప్‌ను అధిగమించి నోబెల్‌ను దక్కించుకున్న మచాడోపై ప్రస్తుతం విమర్శలు కూడా చెలరేగుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులతోపాటు వామపక్ష వాదులు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు ఆమెను తూర్పారబడు తున్నాయి. వెనిజులా వ్యవహారాల్లో విదేశీ శక్తుల జోక్యానికి మచాడో మద్దతు పలికారని, సొంత దేశంపై విదేశీయుల ఆంక్షలకు ఆమె వంతపాడారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆర్థిక శాస్త్ర నోబెల్

ఆర్థిక శాస్త్రంలో జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హొవిట్‌లకి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. ఆవిష్కరణలతో జరిగే ఆర్థిక ప్రగతిని ఈ శాస్త్రవేత్తలు వివరించినట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది. సాంకేతిక ప్రగతి ద్వారా సాధించే సుస్థిర అభివృద్ధికి కావాల్సిన అంశాలను ఆర్థిక శాస్త్రవేత్త మోకిర్ గుర్తించారు. క్రియేటివ్ డిస్ట్రక్షన్ ద్వారా జరిగే సుస్థిర ప్రగతి సిద్దాంతాన్ని ఇద్దరు శాస్త్రవేత్తలు అందించారు.

### నోబెల్ ప్రైజ్ - ముఖ్యాంశాలు

- నోబెల్ పురస్కారానికి ఎంపికైన అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన మలాలా యూసఫ్‌జాయ్ గుర్తింపు పొందింది. 2014లో కైలాష్ సత్యార్థితో పాటు ఆమెకు నోబెల్ శాంతి పురస్కారం లభించింది. అప్పటికీ ఆమె వయసు 17 ఏళ్లే.
- నోబెల్ పురస్కారానికి ఎంపికైన పెద్ద వయస్కుడిగా.. జాన్ గూడెన్‌బర్గ్ గుర్తింపు పొందారు. 2019లో 92 ఏళ్ల వయసులో ఆయన నోబెల్ బహుమతి అందుకున్నారు.
- రెడ్ క్రాస్ సంస్థ అత్యధికంగా మూడుసార్లు నోబెల్ శాంతి పురస్కారానికి ఎంపికైంది. ఈ సంస్థను ఏర్పాటు చేసిన హెన్రీ డునంట్‌కు సైతం 1901లో నోబెల్ శాంతి బహుమతి లభించింది.
- నోబెల్ బహుమతిని ఇతరులతో పంచుకోకుండా.. రెండుసార్లు గెలుచుకున్న ఏకైక వ్యక్తి లినస్ పాలింగ్. 1952లో కెమిస్ట్రీలో, 1962లో శాంతి విభాగంలో ఆయనకు నోబెల్ దక్కింది.
- పోలాండ్-ఫ్రాన్స్‌కు చెందిన మహిళా శాస్త్రవేత్త మేడం క్యూరీ 1903లో ఫిజిక్స్‌లో, 1911లో కెమిస్ట్రీలో నోబెల్ బహుమతిని సొంతం చేసుకున్నారు.
- అమెరికాకు చెందిన జాన్ బర్డీన్ 1956, 1972ల్లో ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి సాధించారు.
- ఎఫ్. సాంగెర్, బ్రీ షార్ప్‌లెస్ సైతం రెండు పర్యాయాలు కెమిస్ట్రీలో నోబెల్ అందుకున్నారు.

### మహాత్మా గాంధీకి ఎందుకు ఇవ్వలేదు?

బ్రిటిషర్లతో అంహిసాత్మక విధానంలో పోరాడిన మహాత్మా గాంధీ పేరును 1937, 1938, 1939, 1947, 1948ల్లో ఐదుసార్లు నామినేట్ చేసినప్పటికీ.. ఆయనకు నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించలేదు. 1948లో గాంధీ హత్యకు గురి కావడంతో.. ఆ ఏడాది నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడానికి తగిన వ్యక్తి లేరనే కారణంతో నోబెల్ శాంతి పురస్కారానికి ఎవర్నీ ఎంపిక చేయలేదు.

### నోబెల్ ప్రైజ్ విజేతలు - 2025

| కేటగిరీ | విజేతలు | ఎందుకు ప్రకటించారు |
|---|---|---|
| మెడిసిన్ | మేరీ ఇ. బ్రుంకో , ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమోన్ సకాగుచి | 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'పరిశోధన |
| భౌతికశాస్త్రం | జాన్ క్లార్క్ , మిచెల్ హెచ్. డెవోరెట్ , జాన్ ఎం. మార్టినిస్ | "ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు శక్తి పరిమాణీకరణ యొక్క ఆవిష్కరణకు" |
| రసాయన శాస్త్రం | సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీ | మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి |
| సాహిత్యం | లాస్లో క్రాస్నాహొర్కై | అపోకలిప్టిక్ భయాలమధ్య కళ శక్తిని చాటిన రచనలు |
| శాంతి | మరియా కొరీనా మచాడో | వెనిజులలో నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించినందుకు |
| ఆర్థిక శాస్త్రం | జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హొవిట్ | ఆర్థిక ప్రగతి సిద్ధాంత వివరణ |

### భారత్ నుంచి నోబెల్ ప్రైజ్ పొందినవారు

1. రవీంద్రనాథ్ ఠాగూర్ - 1913 - సాహిత్యం
2. సీవీ రామన్ - 1930 - ఫిజిక్స్
3. మదర్ థెరిస్సా - 1979 - శాంతి
4. అమర్త్యసేన్ - 1998 - ఆర్థిక శాస్త్రం
5. కైలాష్ సత్యార్థి - 2014 - శాంతి
6. హరగోబింద్ ఖొరానా - 1968 - మెడిసిన్
7. సుబ్రమణ్యన్ చంద్రశేఖర్ - 1983 - ఫిజిక్స్
8. విదియాధర్ సూరజ్‌ప్రసాద్ నైపాల్ - 2001 సాహిత్యం
9. వెంకటరామన్ రామకృష్ణన్ - 2009 - కెమిస్ట్రీ
10. అభిజిత్ బెనర్జీ - 2019 - ఎకనమిక్స్

- మలేరియాపై పరిశోధనలు చేసిన రొనాల్డ్ రాస్ (1902 - మెడిసిన్), జోసెఫ్ రుడ్యార్డ్ కిప్లింగ్ (1907 - సాహిత్యం) బ్రిటన్ పౌరులైనప్పటికీ భారత్‌లో ఉన్న సమయంలో వారికి నోబెల్ బహుమతి దక్కింది. దీంతో భారత్ నుంచి మొత్తంగా 12 మందికి నోబెల్ పురస్కారం లభించినట్లైంది. వీరిలో ఐదుగురు భారతీయులు కాగా.. ఏడుగురు భారత మూలాలున్నవారు లేదా ఇక్కడ నివసిస్తున్నవారు ఉన్నారు.

సూర్య
బుధవారం | అక్టోబర్ 15 | 2025

APPSC,TGPSC UPSC CIVIL SERVICES EXAMS SPECIAL

# భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలు

(గత వారం తరువాయి...)

అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో ప్రజలు తమ సమస్యలు, అవసరాలను తామే గుర్తించడం, వాటి పరిష్కారానికి అవసరమైన మార్గాలను ఎంచుకొనే స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా దేశంలో వినూత్న ఆలోచనలకు పునాదులు వేసినట్లయింది. అమెరికాకు చెందిన ఫోర్డ్ ఫౌండేషన్ సహకారంతో ప్రారంభించిన సాముదాయకాభివృద్ధి కార్యక్రమం గ్రామీణాభివృద్ధికి అత్యంత కీలకమైన వ్యవసాయాభివృద్ధి, నీటి పారుదల, పశు సంపద అభివృద్ధి, కుటీర పరిశ్రమల అభివృద్ధి, గృహ వసతి కల్పన, విద్య, ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేసేందుకుగాను జిల్లాను బ్లాకులుగా విభజించారు. ఒక్కొక్క బ్లాకులో లక్ష జనాభా కలిగిన దాదాపు వంద గ్రామాలు ఉంటాయి. ఒక్కొక్క బ్లాకుకు ఒక బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో (ప్రస్తుతమున్న మండల అభివృద్ధి అధికారికి సమానం) విస్తరణాధికారులను నియమించడం జరిగింది. ఈ అధికారులు గ్రామీణాభివృద్ధికి అవసరమైన ఆధునిక అభివృద్ధి దాయక విధానాల గురించి ప్రజలకు తెలియచేయడం జరుగుతుంది. దీనికిగాను పది గ్రామాలకు ఒకరు చొప్పున ఒక గ్రామ సేవకుని నియమించడం జరిగింది. వీరు ప్రజలతో కలిసి తిరుగుతూ నిపుణులకు ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించడం జరిగింది.

స్వల్ప వ్యవధిలో విస్తృత ప్రాంతంలో సామాజికాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు గాను 1953 అక్టోబర్ 2న జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టడం జరిగింది. ఒక విధంగా ఇది సాముదాయకాభివృద్ధి కార్యక్రమాన్ని దేశమంతటా విస్తరింప చేసేందుకు ఉద్దేశించిన పథకం అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదంచేసే సేవా కార్యక్రమాలను చేపట్టారు. తద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడినిచ్చే వంగడాల వాడకం, నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వంటి పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రజలకు అందజేయడం జరిగింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమం, జాతీయ మరియు విస్తరణ సేవా కార్యక్రమం గ్రామీణాభివృద్ధికి దోహదపడేందుకు ప్రవేశపెట్టబడినప్పటికీ వివిధ కారణాల వల్ల వాస్తవంలో మాత్రం ఈ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోయాయి. ముఖ్యంగా స్థానిక ప్రజలు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, వాటి అమలులో భాగస్వాములు కాకపోతే అవి విజయవంతం కావని ఈ కార్యక్రమాల అనుభవాల వల్ల వెల్లడయ్యింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమం మరియు జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలను సూచించేందుకు గాను జాతీయ అభివృద్ధి మండలి (NDC) రూపొందించిన ప్రణాళికా విధాన కమిటీ సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం 1957లో బల్వంత్ రాయ్ మెహతా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల అమలు తీరును, వాటి ప్రభావాన్ని అద్యయనం చేసిన బల్వంత్ రాయ్ కమిటీ గ్రామీణాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర అత్యంత కీలకమైనదని సిఫార్సు చేయడం జరిగింది.

సామాజిక సమస్యలను, బాధ్యతలను తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థలు అధికారాలను చలాయిస్తూ వాటిని పర్యవేక్షించ గలిగే స్థాయి, అవకాశం ఉన్నప్పుడే సమాజ వికాస అభివృద్ధి కార్యక్రమాల వాస్తవిక లక్ష్యం నెరవేరుతుందని, అధికారం, బాధ్యత లేకుండా అభివృద్ధి ఒక్కటే ప్రగతిశీలమైంది కాదని అభిప్రాయపడిన బల్వంత్ రాయ్ మెహతా కమిటీ వికేంద్రీకరణ పరిపాలనా యంత్రాంగానికి అనగా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలను, వనరులను బదలాయించాలని సిఫార్సు చేయడం జరిగింది.

బల్వంత్ రాయ్ మెహతా కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తూ "స్థానిక ఆసక్తులతో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలు ఏర్పడి స్థానిక అవసరాలను తీర్చే ఆర్థిక స్తోమతను వాటికి కలిగించగలిగినపుడే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని, జిల్లా ప్రణాళికా కమిటీలు, బ్లాక్ సలహా సంఘాల స్థానంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాన్ని ప్రవేశపెట్టాలని పేర్కొనడం జరిగింది. బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫార్సులను 1958లో జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించింది. అనంతరం 1959లో స్థానిక ప్రభుత్వాల కేంద్ర స్థాయి మండలిని పంచాయతీ రాజ్ పేరుతో ప్రారంభించి గ్రామీణ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరిగింది. గ్రామీణ ప్రజలకు విస్తృత స్థాయిలో పరిపాలనా భాగస్వామ్యాన్ని కల్పించేందుకు, సేవలను విస్తృత పరిచేందుకు అవసరమైన పరిపాలనా యంత్రాంగాన్ని నిర్మించడమే పంచాయతీరాజ్ సంస్థల అంతిమ లక్ష్యం.




**పంచాయతీరాజ్ వ్యవస్థ ఆశయాలు:**

1. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
2. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఆధారంగా పరిపాలనను అందించేందుకు అవసరమైన సంస్థలను రూపొందించడం.
3. సామాజిక, రాజకీయ మార్పుకు సాధనంగా పనిచేయటం.
4. స్థానిక స్థాయిలలో సమీకరణ ప్రక్రియలకు తోడ్పడటం.
5. అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సంబంధిత ప్రాంతాలలో అమలుచేయడం వంటి ఆశయాల సాధనకుగాను పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటుచేశారు.

బల్వంత్ రాయ్‌మెహతా కమిటీ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫార్సు చేసినప్పటికీ అనేక రాష్ట్రాలలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఒకే అంచె, (జమ్మూ కాశ్మీర్), రెండు అంచెలు (పంజాబ్, ఒరిస్సా), నాలుగు అంచెలు (పశ్చిమ బెంగాల్), గిరిజన కౌన్సిల్స్ (నాగాలాండ్, మేఘాలయ) వంటి వేర్వేరు స్థాయిలు గల పంచాయితీరాజ్ వ్యవస్థలు నెలకొల్పబడ్డాయి.

దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పరిణామ క్రమంలోని మొదటి దశలో (1959-1966) దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో వివిధ అంచెలలో పంచాయితీ సంస్థలు ఏర్పాటు చేయబడగా, రెండవ దశలో (1967-1976), గ్రామీణాభివృద్ధికి వెన్నుముక అయిన వ్యవసాయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. దీనికిగాను సమగ్ర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలుగా రూపొందించి గ్రామ స్థాయిలో అమలుచేయడం జరిగింది. మూడవ దశలో (1977-1991) పంచాయతీ రాజ్ సంస్థలలో సంస్థాగత సంస్కరణలు (Institutional Reforms) చేయబడ్డాయి. ఈ దశలోనే పంచాయతీరాజ్ వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి వాటిలోని లోపాలను సవరిస్తూ, నూతన మార్పులు చేపట్టే ఉద్దేశంతో 1977లో నాటి జనతా ప్రభుత్వం అశోక్ మెహతా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీరాజ్ సంస్థల పనితీరును క్షుణ్ణంగా సమీక్షించి అనేక సిఫార్సులతో కూడిన నివేదికను 1978లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

ప్రణాళిక సంఘం 1985లో గ్రామీణాభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన పథకాల అమలుకు అవసరమైన పాలనా ఏర్పాట్లను సమీక్షించేందుకు గాను జి.వి.కె. రావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీ రాజ్ వ్యవస్థను పునరుద్ధరించి దానిని బలోపేతం చేయగలిగితే గ్రామీణాభివృద్ధి విజయవంతమవుతుందని సిఫార్సు చేయడం జరిగింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రాముఖ్యతను గుర్తించిన ఈ కమిటీ రాష్ట్రస్థాయిలోని ప్రణాళికా విధానాలలో కొన్నింటిని జిల్లా ప్రణాళికా విభాగాలకు బదిలీ చేయాలని, జిల్లా అభివృద్ధి కమిషన్ అనే పదవిని కొత్తగా సృష్టించాలని, జిల్లా కలెక్టర్కు పంచాయతీరాజ్ అభివృద్ధి పాలనలో క్రియాశీల పాత్రను కల్పించాలని సిఫార్సు చేయడం జరిగింది.

ప్రజాస్వామ్యం మరియు గ్రామీణాభివృద్ధి కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి తగిన సిఫార్సులను చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం 1986లో ఎల్.ఎమ్ సింఘ్వీ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీరాజ్ వ్యవస్థలకు రాజ్యాంగబద్ధత ఉండాలని, గ్రామస్థాయిలో న్యాయ పంచాయతీలను, గ్రామసభలను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీలకు అధిక నిధులివ్వాలని, పంచాయతీ ఎన్నికలు, వాటి రద్దు వివాదాల పరిష్కారానికి గాను ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేయడం జరిగింది.

నాల్గవదశలో (1992 నుండి) అత్యంత కీలకమైన 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించి దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటును తప్పనిసరిచేస్తూ వాటికి రాజ్యాంగ బద్ధతను కల్పించడం జరిగింది. 1991లో కేంద్ర ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టగా 1992 డిసెంబర్ 23న ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం తగినన్ని రాష్ట్రాల చట్టసభల ఆమోదం కూడా పొందిన తరువాత 1993 ఏప్రిల్ 24 నుండి 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ సవరణను రాజ్యాంగంలోని 9వ భాగంలోని నిబంధన 243 కింద చేర్చడం జరిగింది. 243, 243ఎ నుండి 243ఓ వరకు గల 16 నిబంధనలలో పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అన్ని అంశాలను స్పష్టంగా నిర్వచించడం జరిగింది.

73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 243జి నిబంధన ప్రకారం గ్రామ పంచాయతీల కోసం ప్రత్యేకంగా 11వ షెడ్యూల్ను ఏర్పాటుచేసి దీనిలో పంచాయతీలకు సంబంధించిన 29 అధికారాలు మరియు విధులను చేర్చడం జరిగింది. దీనిలో వ్యవసాయం, భూమి అభివృద్ధి, భూసంస్కరణలు మొదలు పేదరిక నిర్మూలన, కుటుంబ సంక్షేమం వంటి గ్రామీణాభివృద్ధికి తప్పనిసరిగా ఉపయోగపడే అంశాలను చేర్చడం భారతదేశ గ్రామీణాభివృద్ధి చరిత్రలో మరో మైలురాయి అని చెప్పవచ్చు.

ప్రజారోగ్యం – పారిశుద్ధ్యం

1. మానవ వనరుల అభివృద్ధి కార్యాచరణ కమిటీ సభ్యులను ప్రోత్సహించి ప్రజలలో ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం పట్ల అవగాహనను పెంపొందించాలి.
2. వీధుల వారి పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేసి గృహపారిశుద్ధ్యం వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం మరియు వినియోగం, క్లోరినేషన్ జరిపిన నీటి వాడకం వంటి అంశాలను ప్రచారం చేసి ప్రజలు వాటిని పాటించే విధంగా చేయాలి.
3. ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన సదస్సులను తరుచూ నిర్వహించడం
4. మురికి నీరును రోడ్లపైన వదులుట పై నిషేదం విధించుట
5. మురికి నీటి కాల్వలు జలదారుల పై కట్టడాలను నిషేదించడం
6. ప్రజారోగ్యానికి హాని కలిగించే యంత్రాలతో నడిచే కర్మాగారాల పై నియంత్రణ విధించడం, అవసరమైతే నిషేదించడం
7. కళేబరాల నిర్వహణకు లైసెన్సులిచ్చుట, నియంత్రించుట
8. మెదడువాపు వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం. దోమలను నిర్మూలించడానికి క్రిమిసంహారక మందులను పిచికారి చేయడం
9. పందులను, కుక్కలను నియంత్రించడం
10. స్మశాన వాటికలను ఏర్పాటుచేయడం, ప్రైవేటు స్మశాన వాటికల రిజిస్ట్రేషన్ లైసెన్సివ్వడం, అధికారిక అనుమతి లేని స్థలాలలో ఖననాన్ని నిషేధించుట.



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

డియస్సీ
గ్రూప్-1, గ్రప్-2
జె.ఎల్.,

# తెలంగాణ జాగ్రఫీ



**1. క్రింది వానిలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అటవీ విస్తీర్ణం గల జిల్లాలు అవరోహణ క్రమంలో గుర్తించండి?**
1. భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, కోమురంభీం ఆసిఫాబాద్
2. కోమురంభీం ఆసిఫాబాద్, నాగర్ కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం
3. నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, కోమురం భీం ఆసిఫాబాద్
4. భద్రాద్రి కొత్తగూడెం, కోమురం భీం ఆసిఫాబాద్, నాగర్ కర్నూల్.

**2. క్రింది వాటిని జతపరచండి**

| అటవి ఉత్పత్తి | ఉపయోగాలు |
|---|---|
| 1. పునికి | ఎ. తోళ్ళ భద్రత |
| 2. రూసాగడ్డి | బి. సారాయి తయారి |
| 3. ఇప్పపువ్వు | సి. సుగంధ పరిమళ తయారి |
| 4. తంగేడు | డి. కొయ్యబొమ్మల తయారీ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**3. క్రిందివానిలో సరైన అంశాలను పరిశీలింపుము.**
ఎ. టేకు అత్యధికంగా నిర్మల్, మంచిర్యాల జిల్లాలో లభ్యమవుతుంది.
బి. టేకుని కలపలలో రారాజు అని పిలుస్తారు.
సి. నీలాంబరి టేకుని యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చారు.
డి. టేకు వృక్షం చిట్టడవులు క్రిందకి వస్తాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**4. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - రిజర్వుడు అడవులలోకి ప్రజలు ప్రవేశించడం, కలప కోసం చెట్లను నరకడం, పశు వులను మేపడం నిషేదం
కారణం (ఆర్) - రిజర్వుడు అడవులు ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి.
1. (ఎ) నిజమైనది మరియు (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరియైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) రెండూ సరియైనవే మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ

**5. క్రింది వాటిని జతపరుచుము.**

| జిల్లాలు | అటవీశాతం |
|---|---|
| 1. కరీంనగర్ | ఎ. 0.1% |
| 2. గద్వాల్ | బి. 0.3% |
| 3. హైదరాబాద్ | సి. 0.8 % |
| 4. జనగాం | డి. 1% |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ



3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**6. గ్రామీణ ప్రాంత ప్రజల పశుగ్రాసం మరియు వంట చెఱుకు అవసరాలను తీర్చడంలో కీలకపాత్ర వహిస్తున్న అడవులు ఏవి?**
1. ఆర్ద్ర ఆకురాల్చే అడవులు
2. ముళ్లతో కూడిన పొద అడవులు లేదా చిట్టడవులు
3. అనార్ద్ర వెదురు జాతి వృక్షాలతో కూడిన అడవులు
4. ఆర్ద్ర టేకు జాతి వృక్షాలతో కూడిన అడవులు

**7. క్రింది వానిలో అత్యల్ప అటవీ విస్తీర్ణం గల జిల్లాలు ఆరోహణ క్రమంలో గుర్తించండి**
1. గద్వాల్, హన్మకొండ, హైదరాబాద్, కరీంనగర్
2. కరీంనగర్, గద్వాల్, హైదరాబాద్, జనగాం
3. హైదరాబాద్, కరీంనగర్, గద్వాల్, హన్మకొండ
4. హన్మకొండ, గద్వాల్, కరీంనగర్, హైదరాబాద్

**8. తెలంగాణ రాష్ట్రంలో ఏ రకానికి చెందిన అడవులు అత్యధికంగా ఉన్నాయి?**
1. సతత హరిత అరణ్యాలు 2. పర్వతీయ అరణ్యాలు
3. ముళ్ళతో కూడిన పొదలు లేదా చిట్టడవులు
4. ఆర్ద్ర మరియు శుష్క ఆకురాల్చే అడవులు

**9. తెలంగాణ అటవీ పరిశోధన కేంద్రం ఎక్కడ ఉన్నది?**
1. ములుగు 2. దూళపల్లి
3. గచ్చిబౌలి 4. రాజేంద్రనగర్

**10. క్రింది వాటిని జతపరుచుము**

| అటవీ ఉత్పత్తులు | ఉపయోగాలు |
|---|---|
| 1. కుష్‌కుష్ గడ్డి | ఎ.కూలర్లను చల్లబరిచే సాధనం |
| 2. తునికాకు | బి. బీడీల తయారీ |
| 3. సబాయి గడ్డి | సి. పేపరు తయారీ |
| 4. రోజ్ ఉడ్ | డి. రైల్వే స్లీపర్స్ తయారీ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**11. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - బ్రహ్మజెముదు, నాగజెముదు, తుమ్మ చిట్టడవులుకి చెందినవి
కారణం (ఆర్) - ఈ అడవులు తక్కువ వర్షపాతంతో కూడిన జెరోఫైటిక్ కుటుంబానికి చెందినవి.
1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

**12. క్రింది వాటిలో సరైన అంశాలను పరిశీలింపుము**
ఎ. వెదురుని పచ్చ బంగారం అని పిలుస్తారు.
బి.వెదురుని పేదవాడి కలప అంటారు.
సి.వెదురు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ ఆసిఫాబాద్ జిల్లాల్లో లభ్యమవుతుంది.
డి.మగవెదురుతో పోలీసుల లాఠీలు తయారుచేస్తారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**13. క్రింది వానిలో సరికాని జత ఏది?**
1. టేకు - గోదావరి నది పరివాహక ప్రాంతం
2. కలప గుజ్జు - సుగంధ పరిమళాలకు
3. వెదురు - కోయ జాతుల నివాసాలు
4. సీతాఫలాలు - మహబూబ్ నగర్

**14. తెలంగాణ అటవీ పరిశోధన కళాశాల ఎక్కడ ఉన్నది?**
1. ములుగు 2. ధూళపల్లి 3. ఆదిలాబాద్ 4. ఖమ్మం

**15. క్రింది వానిలో సరైన అంశాలను పరిశీలింపుము.**
ఎ. తెలంగాణ రాష్ట్రం అడవుల పరంగా దేశంలో 13వ స్థానంలో ఉన్నది.
బి. ఇది రాష్ట్ర అటవీ విస్తీర్ణం 24.07%
సి. దేశ అటవీ విస్తీర్ణంలో రాష్ట్ర అటవీ విస్తీర్ణం 4.2%గా ఉన్నది.
డి. అటవీ విస్తీర్ణత పెరుగుదల రేటులో దేశంలో తెలంగాణ రాష్ట్రం 2వ స్థానంలో ఉన్నది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**జవాబులు :** 1)1, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)3, 8)4, 9)2, 10)1, 11)3, 12)4, 13)2, 14)1, 15)4,



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ ,9849972622

SSC, RRB, PSC
Police, Bank Exams

# REASONING ANALOGY

1Q. Select the related number from the given alternatives. 6415 : 5304 : : 7896 : ?
(A) 6905 (B) 6907
(C) 6705 (D) 6785
Solution: (C) 6705
Explanation: 6415 - 1111 = 5304
7896 - 1191 = 6705

2Q. Select the related number from the given alternatives. 18 : 162 : : 36 : ?
(A) 72 (B) 648
(C) 196 (D)984
Solution: (B) 648
Explanation: $18 \times 9 = 162$
$36 \times 18 = 648$

3Q. 9536 : 6203 : : 5873 : ? Select the related number from the given alternatives.
(A) 2531 (B) 2353
(C) 2343 (D)2540
Solution: (A) 2531
Explanation: Not an obvious arithmetic pattern; seems digit-based
9536 ? the number written in reverse 6359
? now subtract 6359-6206 = 6203
Similarly 5873 ? the number written in reverse 3785
Now subtract 3785- 1254 = 2531

4Q. Select the related number from the given alternatives. 29 : 71 : : 79 : ?
(A) 192 (B)120
(C) 131 (D)197
Solution: (D) 197
Explanation: Subtract 71- 29 = 42
29 + 42 = 71
79 + 118 = 197
Also, 71 and 197 are prime numbers


5Q.Music : Notation : : Poem : ? Select the related word from the given alternatives.
(A)Verses (B) Stanza
(C) Lines (D) Sentences
Solution: (C) Lines
Explanation:Music is written using notations; a poem is written in lines.

6Q.Select the related word from the given alternatives. Rat : Cat : : Worm : ?
(A) Bird (B) Silk
(C) Fishing (D) Earth
Solution: (A) Bird
Explanation:A cat preys on rats; a bird preys on worms.

7Q.Select the related word from the given alternatives. Fish : Bird : : ?
(A) Submarine : Aeroplane
(B) Master : Eagle
(C) Rifle : Tank (D) Hydra : Ocean
Solution: (A) Submarine : Aeroplane
Explanation:A fish moves in water like a submarine; a bird flies in air like an aeroplane.

8Q. Scissors : Cloth : : ? Select the related word from the given alternatives.
(A)Knife : Stone
(B)Sickle : Brick
(C)Axe : Wood
(D)Stone : Grinder
Solution: (C) Axe : Wood
Explanation:Scissors cut cloth; axe cuts wood.

9Q. Hand : Wrist : : ? Select the related word from the given alternatives.
(A)Ear : Hair
(B)Foot : Ankle
(C)Skull : Brain
(D)Muscle : Bone
Solution: (B) Foot : Ankle
Explanation:The wrist connects to the hand; the ankle connects to the foot.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous), Madanapalli

APPSC, TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

October 2025

**ఫ్రాన్స్ ప్రధానిగా మళ్లీ లెకొర్నూ నియామకం..**

- 4 రోజుల క్రితం రాజీనామా చేసిన ఫ్రాన్స్ ప్రధాని సెబాస్టియన్ లెకోర్నూను తిరిగి పదవి అధిష్ఠించాల్సిందిగా అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కోరారు.

**చైనాపై అదనంగా 100 శాతం సుంకాలు..**

- చైనాతో వాణిజ్య యుద్ధానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి తెరతీశారు. చైనా దిగుమతులపై 100 శాతం అదనపు టారిఫ్‌లు విధించారు.

**500 బిలియన్ డాలర్ల క్లబ్‌లో ఎలాన్ మస్క్**

- టెస్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎలాన్ మస్క్ ప్రపంచంలో 500 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.

**పాకిస్తాన్ - ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఉద్రిక్తత**

- పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్తాన్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తాలిబాన్ నేతృత్వంలోని ఆఫ్ఘన్ దళాలు డ్యూరాండ్ లైన్ వెంట ఉన్న అనేక పాక్ ఆర్మీ ఔట్ పోస్టులను స్వాధీనం చేసుకున్నాయి. ఖైబర్ –పఖ్తుంక్వా, బలూచిస్థాన్ – డాన్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో పాక్ సైనికులు 12 మంది ప్రాణాలు కోల్పోయినట్టు ఆఫ్ఘన్ ప్రకటించింది.

**మైక్రోసాఫ్ట్ సలహాదారుగా రిషి సునాక్....**

- యూఎస్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్‌లో సీనియర్ సలహాదారుడిగా చేరినట్లు బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ప్రకటించారు.

**భారత్-యూకే మధ్య రక్షణ ఒప్పందం ...**

- భారత దేశంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రెండు రోజుల పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య 350 మిలియన్ బ్రిటీష్ పౌండ్ల (రూ.3,675 కోట్లు) విలువైన వివిధ రక్షణ ఒప్పందాలు కుదిరాయి. దీనిలో భాగంగా యూకే తయారీ లైట్ వెయిట్ మల్టీ రోల్ మిస్సైల్స్ (ఎల్ఎంఎం)లు భారత ఆర్మీకి అందజేస్తారు. ఈ క్షిపణులు గగనతలం నుంచి గగనతలం, ఉపరితలం నుంచి గగనతలం, ఉపరి తలం నుంచి ఉపరితలంపైకి ప్రయోగించవచ్చు. గురుగ్రామ్, బెంగళూర్, ముంబయి నగరాల్లో బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేయబోతున్నాయి.

**1. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏ రోజున జాతీయ తపాలా దినోత్సవాన్ని జరుపుకుంటారు?**

1. అక్టోబర్ 8 2. అక్టోబర్ 9
3. అక్టోబర్ 10 4. అక్టోబర్ 11

Answer : 3

**2. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశం (CPC) ఆతిథ్య దేశం ఏది?**

1. యునైటెడ్ కింగ్డమ్ 2. బార్బడోస్
3. కెనడా 4. ఆస్ట్రేలియా

Answer: 2

**3. అక్టోబర్ 2025లో ఏ దేశం తన మొట్టమొదటి జాతీయ బాలల రక్షణ విధానాన్ని ప్రారంభించింది?**

1. ఫిజీ 2. తువాలు
3. టోంగా 4. పెరూ

Answer: 1

**4. అక్టోబర్ 2025లో విశాఖపట్నం ఓడరేవులో ప్రవేశపెట్టబడిన భారతదేశపు మొట్టమొదటి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ (VLGC) పేరు ఏమిటి?**

1. శివాలిక్ 2. తపతి
3. గోదావరి 4. కోణార్క్

Answer: 1

**5..2025 నోబెల్ శాంతి బహుమతి ఎవరికి లభించింది?**

1. మరియా కొరినా మచాడో
2. డోనాల్డ్ ట్రంప్ 3. కాసి కుల్మాన్
4. ఓలే డాన్బోల్ట్

Answer: 1

**6. సావల్కోట్ జల విద్యుత్ ప్రాజెక్టును ఏ నదిపై ప్రతిపాదించారు?**

1. జీలం 2. చీనాబ్
3. సింధు 4. రావి

Answer: 2

**7. ప్రపంచంలో మొట్టమొదటి ప్రత్యక్ష నీటి అడుగున ఇంటర్వ్యూను నిర్వహించిన ద్వీప దేశం ఏది?**

1. పలావు 2. టోంగా
3. తువాలు 4. సమోవా

Answer: 1

**8. న్యూఢిల్లీలో జరిగిన 2025 ISSF జూనియర్ ప్రపంచ కప్లో పతకాల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన దేశం ఏది?**



1. భారతదేశం 2. సైప్రస్
3. ఫిన్లాండ్ 4. ఇరాన్

Answer: 1

**9. క్లోరోఫైటమ్ వనపుష్పం అనే కొత్త మొక్క జాతి ఇటీవల ఏ రాష్ట్రంలో కనుగొనబడింది?**

1. కేరళ 2. మహారాష్ట్ర
3. పశ్చిమ బెంగాల్ 4. తమిళనాడు

Answer: 1

**10. నార్వేలో జరిగిన ప్రపంచ ఛాంపియన్షిప్లో మహిళల 48 కిలోల విభాగంలో భారత వెయిట్లిఫ్టర్ మీరాబాయి చాను ఏ పతకాన్ని గెలుచుకుంది?**

1. బంగారు పతకం
2. వెండి పతకం
3. కాంస్య పతకం
4. పైవేవీ కావు

Answer: 2

**11. మహిళల T20 ప్రపంచ కప్ - అంధుల క్రికెట్కు ఏ దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి?**

1. భారతదేశం మరియు ఆస్ట్రేలియా
2. శ్రీలంక మరియు భారతదేశం
3. భారతదేశం మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
4. భారతదేశం మరియు బంగ్లాదేశ్

Answer : 2

**12. టోమాహాక్ అనేది ఏ దేశం అభివృద్ధి చేసిన సబ్సోనిక్ క్రూయిజ్ క్షిపణి?**

1. రష్యా 2. యునైటెడ్ స్టేట్స్
3. చైనా 4. భారతదేశం

Answer: 2

**13. సాహిత్య నోబెల్ బహుమతిని ఇప్పటి వరకు ఎంత మంది మహిళలు అందుకున్నారు?**

ఎ. 15 బి. 18
సి. 22 డి. 04

Answer: 2

**14. సాహిత్యానికి నోబెల్ బహుమతులు ఏ సంవత్సరం నుండీ ఇవ్వబడుతున్నాయి?**

ఎ. 1950 బి. 1925
సి. 1901 డి. 1895

Answer: 3

**15. భారతదేశపు మొట్ట మొదటి జంతుజనన నియంత్రణ (ABC) శిక్షణ కేంద్రాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?**

ఎ. కాన్పూర్ బి. వారణాసి
సి. లక్నో డి. అలహాబాద్

Answer: 3



N.Jagadeesh.
Content Writer
V. J. Study Circle

# విద్య, ఉద్యోగ సమాచారం




**పదో తరగతి అర్హతతో వాలంటీర్ ఉద్యోగాలు..**

మేరా యువ భారత్ వాలంటీర్ నోటిఫికేషన్ ద్వారా సమాజ సేవ చేసేందుకు వాలంటీర్ల నియామకాలకు కేంద్ర ప్రభుత్వం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. సమాజం కోసం ఏదైనా చేయాలని, సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చిత్తూరులోని మేరా యువ భారత్ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తారు. పదో తరగతి అర్హతతోపాటు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తుదారుల వయసు 18 నుంచి 29 ఏళ్ల మధ్య ఉండాలి. ఈ ప్రకటన కింద మొత్తం 20 మందిని ఎంపిక చేస్తారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబర్ 15, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారు వాలంటీరుగా ఏడాది కాలం పనిచేయాలి. వీరికి ప్రతి నెలకు రూ.5 వేల వరకు స్టైఫండ్ చెల్లిస్తారు.

**ఎస్‌బీఐలో ఉద్యోగాలు..**

దేశంలోని వివిధ బ్రాంచుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఎస్‌బిఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనుంది. అభ్యర్థులు అక్టోబర్ 28, 2025వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు..**

మేనేజర్ పోస్టుల సంఖ్య: 6, డిప్యూటీ మేనేజర్ పోస్టుల సంఖ్య: 3,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పోస్టుల సంఖ్య: 1 ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో పీజీ, ఎంబీఏ,పీజీడీబీఎంలో ఉత్తీర్ణత, సంబంధిత పని అనుభవం ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి ఆగస్టు 8, 2025వ తేదీ నాటికి డిప్యూటీ మేనేజర్



పోస్టులకు 30 ఏళ్లు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పోస్టులకు 35 నుంచి 45 ఏళ్లు, మేనేజర్ పోస్టులకు 24 నుంచి 36 ఏళ్లు ఉండాలి. జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు రూ.750 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్షలేంకుడానే ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.64,820 నుంచి రూ.1,35,020 వరకు జీతంగా చెల్లిస్తారు.

**ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో 11 వేలకు పైగా ఉద్యోగాలు...**

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ త్వరలో 11 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

**పోస్టుల వివరాలు...**

మొత్తం పోస్టుల్లో సివిల్ ఎస్సై పోస్టులు 315, సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 3,580, రిజర్వ్ ఎస్సై పోస్టులు 96, ఏపీఎస్పీ పోస్టులు 2,520 లతో పాటు మరిన్ని ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ ఫోర్స్‌ను పటిష్ఠం చేసేందుకు ఖాళీలను భర్తీ చేయాలని హోం శాఖ ముఖ్యకార్యదర్శికి డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా లేఖ రాశారు. వీటికి ప్రభుత్వం నుంచి త్వరలో అనుమతి మంజూరు అయ్యే అవకాశం ఉంది.

**వయోపరిమితి 42 ఏళ్లకు పెంపు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగుల గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 42 ఏళ్లకు పెంచింది. ఈ సడలింపు 2026 సెప్టెంబర్ 30 వరకు వర్తించనుంది. నాన్ యూనిఫాం సర్వీస్ పోస్టులకు ఈ వయోపరిమితి వర్తిస్తుంది.

**3,073 పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు**

ఢిల్లీ పోలీస్, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ లో.. సబ్–ఇన్‌స్పెక్టర్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 3,073 సబ్–ఇన్‌స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన పురుషులు, మహిళలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను అనుసరించి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణతపొందాలి. పురుషులు ఎత్తు 170 సెంటీమీటర్లు,



మహిళల ఎత్తు 165 సెంటీమీటర్లు తప్పనిసరిగా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2025 ఆగస్టు 1వ తేదీ నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

**ముఖ్యమైన తేదీలు..**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 16, 2025.

దరఖాస్తు ఫీజు చెల్లింపులకు చివరి తేదీ: అక్టోబర్ 17, 2025.

రాత పరీక్ష తేదీ: నవంబర్–డిసెంబర్, 2025లో నిర్వహిస్తారు.